# అరె ఝూ ఝుటక్ ఫటక్

పి. శ్రీనివాస శాస్త్రి

నోరు విప్పనంతవరకూ అతను బా ా చదువుకున్నవాడికింద లెక్క. స్వాతం ్రోద్యమం అనే గత చరిత్రమీద బడా సాము విరాళా లనే పునాది ఆధారంగా ఎదిగిన ఎ స్టులాంటి పార్టీనాయకుడిగా ప్రజల సమస్య వేగిరం మరచిపోయే దురలవాటు ఒక్కటీ లేకపోతే— రామ రామ—అతను మహామంచివా ! ఏతత్ అనుభవాల ముడతలు ముఖంమీద కొట్టొచ్చినట్టు కనపడకపోతే మహా సౌ స్వరూపం అతన్ది.

ఇంకో విషయం— ఒంటిమీద ఖ తెలుపు లేకపోతే రుక్మిణీదేవి అతన్తో ఉండేది ు. కానీ ఇంకో గమ్మత్తు— ఆ దేవి పేరున్న రచయిత్రి. కాకపోతే అత వామెని 'ఉంచుకో ' వాడు కాదు. మళ్లీ మరో ముఖ్య చమకు . అతని వల్ల ధనాన్ని ఆమె, ఆమె తె దనాన్ని అతనూ ఇష్టపడి ఉండకపోతే ఈ కథలేదు.

ఇంతా చెప్పి అతని పేరు చెప్పకపోతే ఎలా? అతను దుర్యోధనుడు. (రచయితలకి కలంపేర్లలా, అతనికది టోపీ పేరు అసలు పేరు పాఠకులు తమకు తెలిసిన ఓ పిచాలా పేతూగా ఈ కథ చదివింతరవాత ఊహించుకోగలరు) దుర్యోధనుడు లేకపోతే భారత కథ లేదని, భారతకథ లేకపోతే మినవ ధరతో సతమతమయ్యే అశేష భారత ప్రజానీకం "గాలెంక ప్రత్యామ్నాయం" దొరక బాధ పడేదనీ ఆయన ఒకానొక సభలో చమత్కరించినట్టు పత్రికలో ప్రామాణిక భాషలో బాక్సు కట్టి ప్రచురించాయి. అంత ముఖ్యమైన దుర్యోధనుడి పేరు ఎవరూ పెట్టుకోకపోవడం అనే దుస్సాంప్రదాయాన్ని ఛేదించడానికే తన పేరు దుర్యోధనడయ్యిందని ఆయన ఉగ్గడించిన విషయం ఆ యొక్క పత్రికల పాఠకులకు విదితమే."

దుర్యోధనుడు (ఎలియాస్) వెంకటస్వామి (ఆయన మాతృభాషలో ఎంకటసామి) ఆహార సమస్య తీర్చేసి హాయిగా కుర్చీలో నడుం వాల్చేరు (అప్పుడే ఓ సభలో రిబ్బను కత్తిరించి విందు ఆరగించవచ్చాడని తాత్పర్యం. ఆయనకి అజీర్తి సమస్య లేదు (యావత్ గాన్ని దాని భవిష్యత్తుపై నమిలి మింగేయగల సత్తా సంపాయించాడు.)

ఆయన అలా నడుం వాల్చి పర్సనల్ ఎయిడ్ అందించిన వెండి డబ్బీ లోంచి కారా కిళ్ళీని మెల్లిగా తోసే వేగంగా నమిలాడో లేదో అలా మోగింది ఫోను.

ఎట్ ది అదరెండ్— దేవి కంఠం మోత మోగిపోతోంది. "మువ్వు తొందరగా వాలి. నా మీద పోలీసులకి రిపోర్టు చేస్తారట. రిబ్బను ముక్క దొంగిలించానట. (ఎక్కిళ్లు) ఆ లో "ఏ-టూ-జడ్" బట్టల దుకాణంలో కదవ కుండా ఉంచేసేడు. (ఎక్కిళ్లు)"

రుక్మిణి చెప్పిన తలాతోకాలేని విషయం వినగానే చాలా గాబరాపడి నింపాదిగ ఆలోచించి తాపీగా తన పర్సనల్ సెక్రెటరీని పంపాడు వెంకటస్వామి.

సదరు సెక్రెటరీ చాలా గమ్మున కారేసుకు వెళ్ళి చాలా దబ్బున తిరిగొచ్చేసాడు. మిస్టర్ వెంకటేశంతా మొహం వేలాడేసి కని సెక్రెటరీగారు చెప్పిన సంగతి రుక్మిణీ దేవికి అకాడెమీ అవార్డొచ్చిందది. వెయ్యినూట పదహార్ల అవార్డు అందుకోవాల్సిన సభ దగ్గరికొచ్చేసింది. ఆ సభకి రెండువేల రూపాయల గద్వాల చీర కొనుక్కోడానికి "ఏ-టు-జడ్" బట్టలను కొనడానికి ఫోన్ చేసింది. ఫోన్ ద్వారా రెండు రోజుల ముందే తను నచ్చిన డిజైను ఎంక్వైరీ చేసి ఈ రోజు వస్తున్నా అని చీర రెడీ చైమనీ ఆర్డరు ఇచ్చింది. (000-1116 884 రూపాయలకి వచ్చే ఏడాది ఆడ్డీతోసహా మరో అకాడమీ అవార్డు కూడా దుర్యోధనుడు (ఎ. వి. యస్) వెంకటస్వామి గుడ్ ఆఫీసెస్ ద్వారా ఈనాడే రిజర్వు చేసుకోడానికి ఆవిడ ఓ పథకం వేసుకుంది.)

దేవి పొద్దున్నే రెండు వేల రూపాయల రూపాయల గద్వాలచీర కొనడాని మూడు వేల రూపాయల "అదేదో" చీర కట్టుకుని తన సొంత కారులో "A-To-z" షాపులోకి అడుగు పెట్టగానే దుకాణం ఆసామి సాదరంగా ఎదురేగి స్వాగతం చెప్పాడు.

ఆతరువాత అంతా సవ్యంగా సాగింది.

వేల ఖరీదు చీరలన్నీ దేవి కుప్పగా పోయించి, ముందు తాను రిజర్వు చేయించుకున్న డిజైనుకి కొద్ది సవరణ చేసుకొని ఎవరెస్టు పార్టీ పతకం మూడు రంగుల బార్డరున్న చీరని ముందు చూపుతో సెలక్టు చేసుకుని, ఆ చివర్న అదే బార్డరున్న రిబ్బను ముక్కని చూసి మనసు పడింది.

ఇక్కడ కథ అడ్డం తిరిగింది.

"గుళ్ళ బెత్తులా రెండు వేలూ పోసి చీర కొన్నాగా ఆ రిబ్బను ముక్క కొసరు"— రుక్మిణీదేవి బేరం....

"అదం తా జాన్తా నయ్.... సీర డబ్బు సీర దే....రిబ్బను డబ్బు రిబ్బనుదే" షాపువాడి చిరాకు—దాంతో రుక్మిణీదేవి అహం దెబ్బతిన్న సత్యభామవలె ముక్కుపుటాలు ఎగురవేయుట

అరె ఝూ ఝుటక్ ఫటక్ ....

చిన్న సైజు యుద్ధం తరవాత "నేను ఫలానా....నాకున్న లింక్సు ఫలానా....ఫలానా.... నాకు తెలిసిన హయ్యరప్స్ ఫలానా....ఫలానా....ఫలానా.... ఈ రిబ్బను నాక్కావాలి.., తీసుకుంటున్నాను. అందుచేత డబ్బు ఇవ్వను. ప్యాక్ చెయ్యి.., బిల్లు రెండువేలే"— మళ్ళీ రుక్మిణీదేవి.

"అదేం కుదర్దు" మళ్ళీ షాపువాడు.

ప్యాకింగ్ కోసం ఎదురుచూడకుండా, బిల్లు కోసం వెయిట్ చెయ్యకుండా రుక్మిణీదేవి రుసరుస లాడుతూ చీర చేతపట్టుకుని, రిబ్బను మరింత గట్టిగా దొరకపుచ్చుకొని షాపు బయటకి రాబోతుండగా (రెండు వేల రూపాయల నోట్ల కట్టని కుక్కబిస్కట్లలా విసిరేసి )— అంత వరకు అక్కడున్న సూదిముక్కు, హిప్పీజుట్టు కుర్రాడు ఆమె ధారికి అడ్డొచ్చి "దట్ ఫేమస్ రుక్మిణీదేవి విన్నర్ ఆఫ్ ది అకాడమీ అవార్డు మీరేకదా?" అని అడగడం....

ఆ కుర్రాడు జర్నలిస్టు అని తెలియక, అభిమానిగా ఊహించి షాపు వాడికి దెబ్బకి బుద్ధి వచ్చి చచ్చేలా "అవును నేనే... నమస్కారం" అంటూ రుక్మిణీదేవి గట్టిగా అరచి చాటటం....

ఆ కుర్రాడేదో అర్జెంటు రచయితలా కాగితంమీద బాల్ పెన్నుతో బరకడం..

షాపు యజమాని రంగప్రవేశం చేసి రిబ్బనుకి రెండ్రూపాయలు ఇవ్వకపోతే పోలీసు రిపోర్టు చేస్తానని ప్రకటించడం,. మళ్ళీ రుక్మిణీ దేవి సత్యభామ అయిపోవడం..

ఒకటి వెంట ఒకటి జరిగాయి.

"ఆల్ రైట్ — లెట్ మీ మేక్ ఎ ఫోన్ కాల్ ...." అని రుక్మిణి దీనంగా అడిగింది.

"వై నాట్....బట్ ఇవ్వతేలే బిల్లు రెండు ముప్పావలా చేతిలో పారేసి ఫోన్ చేసుకోండి...." అన్నాడు ఈజీగా షాపు వాడు.

అర్జంటు రచయిత ముప్పావలా తీసి షాపు వాడి చేతిలో పోసి "ముందు ఫోన్ చేసుకో

నివ్వండి....రెండ్రూపాయలు తరవాత చూద్దాం." అని జోక్యం చేసుకొన్నాడు.

ఎట్టకేలకు రుక్మిణి వెంకటస్వామికి ఫోన్ చేసింది.

విననట్టే జాగ్రత్తగా వింటూ అర్జంటు రచయిత మళ్ళీ కాగితంతో బిజీఅయిపోయాడు.

పంతాలు పెరిగి రెండ్రూపాయల సమస్య తెగబలిసి పోయింది. ఆ రకంగా అంతలో తన ఫోన్ కాల్ కి సమాధానంగా వెంకటస్వామి బదులు అతని సెక్రెటరీ రావడం రుక్మిణీ దేవికి చిన్నతన మనిపించింది.

సెక్రెటరీ అర్జంటు రచయితని షైటకి పిల్చి జరిగినదంతా అడిగి మహత్తర నాటకాన్ని ఊహించి "చూడు బాబూ....ఇదిగో రెండూ) పాయలు....షాపు వాడికియ్యి....ఈగొడవంతా రాయకు బాబ్బాయి ...." అనేసి తిరుగు ప్రయాణ మయ్యాడు.

.... .... ....

సెక్రెటరీ చెప్పినదంతా విన్న తరవాత వెంకటస్వామి ఈజీచైర్లో ఇబ్బందిగా చూశాడు.

"ఇంతకీ రుక్మిణీదేవి ఆ రెండ్రూపాయలూ షాపు వాడి కిచ్చిందా? షాపు వాడు ఆమెని వదిలి పెట్టాడా? లేకపోతే నేను బయలు దేరి వెళ్లాలా?" అని అడిగాడు చాలా ఆమాయకంగా.

"అసలు సంగతి మీకు సమజ్ చేసుకోండి, ఆ షాపువాడు మనకి అపొజిషన్ మడిపి, పెద్ద మంత్రిగారి జేబులోబొమ్మ. అక్కడున్న జర్నలిస్టు కుర్రాడు పెద్ద మంత్రిగారి ప్రాపకంతో బిజినెస్ పెంచుకున్న అప్పారావు సొంత పత్రిక రిపోర్టరు." అన్నాడు సెక్రటరీ.

కుర్చీలో బాంబు పేలినట్లు హడావుడిగా లేచాడు వెంకటస్వామి.

"A-to-Z" బట్టలషాపు 'చావుదెబ్బలు' అనే దినపత్రిక పొప్రయిటర్ కు బావమరిదిది. ఆ షాపు పక్కన సీలింగులోకి పోయినభూమి మీద అప్పారావు కన్నేసి ఆ స్థలం లీజుకివ్వాలని కార్పొరేషన్ కు అర్జీ పెట్టుకున్నాడు. సరిగ్గా అదే స్థలాన్ని వెంకటస్వామి తన ఇన్ఫ్లుయెన్స్ తో తన క్కావల్సిన మనిషికి దక్కించాడు. ఆ స్థలం మంచి సెంటర్ లో ఉందిమరి.

అప్పటినించీ వెంకటస్వామిని పెద్ద మంత్రికి ఎదురు తిరిగిన వ్యక్తిగా చిత్రిస్తూ 'చావు దెబ్బలు' పత్రిక అతన్ని చావు దెబ్బ తీసే ప్రయత్నం ప్రారంభించింది.

అవును — వెంకటస్వామికి అంతా సమజ్జయ్యింది.

రుక్మిణిదేవి తన మనిషని తెలిసి షాపువాడు ఈ అవమానం చేసాడు. ఆ పక్కనున్న జర్నలిస్టు కుర్రాడు రిబ్బను ముక్క కుంభకోణం పేరుతో తన అల్లరి పెట్టడానికి అప్పారావు పంపిన మనిషి - ఇదంతా దుర్భిణి వేసినట్టు గమనించేసిన వెంకటస్వామి చురుగ్గా ఆలోచించి మళ్ళీ కుర్చీలో కూర్చుండి పోయాడు.



రుక్మిణి పరువు కాదు... ఇప్పుడు తన పరువు ముఖ్యం... "తీగ లాగితే డొంకంతా కదులుద్ది. అవాడు గొడవ... ఆ వెంటనే నా యవ్వారం... అంతా చీరియల్ వార్తయి పోద్ది"....

అల్లా తీర్మానించుకున్న వెంకటస్వామి తన తెలివితేటలకి తనని మెచ్చుకుని సంతోషించుకున్నాడు.

o o o

అల్లరి పెట్టడం అయ్యింది కనుక రుక్మిణి తరపున జర్నలిస్టునుంచి రెండ్రూపాయలు తీసుకుని రుక్మిణిని రిబ్బను సహా చీరకట్టుకు పోనిచ్చాడు షాపు యజమాని.

"రిబ్బను వెనక్క ఆ వెనుక కథ" పేరుతో మహారచయిత్రి రుక్మిణీదేవిని వార్తల్లో కెక్కిస్తున్నానన్న హుషారుతో జర్నలిస్టు కుర్రాడు విక్కుమీక "చావుదెబ్బలు" అచ్చాఫీసుకి దూసుకుపోయాడు.

o o o

పెద్ద మంత్రిగారి ఛాంబర్లో ఫోను మోగింది "మరోత్యధముడు మంచికాల్" అంటూ మంత్రి అసిస్టెంటు రిసీవర్ అందించాడు.

"ఊఁ" అన్నాడు మంత్రి ఫోనులో.

"ఊఁ" అంటే ఆయన పెద్ద మంత్రి అని కావలసిన వాళ్ళకి గుర్తే.

"సార్.... మీరే ఆంధ్రదేశం.... ఆంధ్ర దేశమే మీరు.... మీకు ఎగరు తిరగుబమా?!! ...ల్లో ఈల్లో శెప్పేది నమ్మకండిసార్ .... ఆ స్త్రలం లీజు విసయంలో పొరపాటయింది. చమించానంటేగాని వదల్ను...ఏదో సిన్న సీమ లాటోణ్ణి." ప్రాధేయపడ్డాడు వెంకటస్వామి.

గాష్టరింలో ఐదులక్షల గుడిసెల్లో ఓట్లన్నీ వెంకటస్వామి చేతిలోనే ఉన్నాయన్న సంగతి గుర్తుకు రాగా—

మంత్రి ఐదు క్షణాల నిశ్శబ్దం తరవాత "ఊఁ" అని ఫోన్ పెట్టేశాడు.

o o o

చావు దెబ్బలు పత్రిక పేజ్ మేకప్ అవుతోంది. మేనేజింగ్ ఎడిటర్ అప్పారావు మోగుతున్న ఫోన్ అందుకున్నాడు ముందు సెక్రటరీ చెప్పాడు పెద్ద మినిస్టర్ స్వయంగా మాట్లాడుతున్నట్టు. అకెన్షయి పోయాడు అప్పారావు

"ఊఁ" అంది అవతలి గొంతు గంభీరంగా.

"చిత్తం" అన్నాడు అప్పారావు.

"సూడప్పారావు....ఆడు ...షు.... జెర చెగచ్చేతట్లు అగపడ్డండి అదంతా రాయకుండ్రి....ఏదో సిన్నగొడవ ... రాయకుండ్రి అదంతా... ఏమంటున్న?..."

"అలాగలాగలాగే"

మరునాడు రిబ్బను కుంభకోణం వార్త లేకుండానే చావు దెబ్బలు బజార్లో పడింది.

ఆ రోజు సవ్వంగా గడిచి మామూలుగా తెల్లారినందుకు వెంకటస్వామి సంతోషించి వెంటనే రుక్మిణీదేవికి ఫోన్ చేసి నిన్ననేమీ జరగనట్టు సరదా కబుర్లు రెండుచెప్పి ఫోను పెట్టేశాడు.

అయితే రుక్మిణి మాత్రం కొన్నాళ్ళకి అవమానం దిగమింగుకున్నా వెంకటస్వామిని మాత్రం ఇదివరకులా ప్రేమించలేకపోతోంది. వచ్చే, పడాది అవార్డుకూడా తనదవునా కాదా అనే సందేహం ఆవిణ్ణి పీడిస్తోంది.

ఐనప్పటికీ కూడ—

వెంకటస్వామి నల్లధనాన్ని ఆమె, ఆమె తెల్లధనాన్ని వెంకటస్వామి ఇంకా ఇష్టపడుతూనే ఉండడం — గమ్మత్తు. ✳

